2. The above Statement of unaudited financial results of NCC Limited ("the Company"), which have been prepared in accordance with the Indian Accounting Standards ('Ind AS') prescribed under Section 133 of the Companies Act, 2013 ("the Act") read with relevant rules issued thereunder, other accounting principles generally accepted in India and guidelines issued by the Securities and Exchange Board of India ("SEBI") were reviewed and recommended by the Audit Committee and approved by the Board of Directors at their meetings held on August 06, 2026. The Statutory Auditors have carried out a limited review on the unaudited financial results and issued unmodified report thereon
3. Exceptional items for the earlier periods pertain to provision made for the year ended March 31, 2026 towards employee benefits expense of ₹ 33.15 crs and ₹ 33.67 crs on account of the implementation of the new labour codes with effect from November 21, 2025 in standalone and consolidated financials respectively and impairment of loan receivable from one of the subsidiaries amounting to ₹ 21.50 crs, for the year ended March 31, 2026 in standalone financials.
4. Pursuant to the Scheme of Amalgamation approved by the Hon'ble National Company Law Tribunal (NCLT), Hyderabad, vide order dated January 30, 2026, NCC Infrastructure Holdings Limited (a wholly owned subsidiary) has merged with the Company, with effect from April 1, 2024 as required by Appendix C to Ind AS 103 on Business Combinations. Accordingly, the financial information of the wholly owned subsidiary is included in the standalone financial results of the Company and has been restated for the quarter ended June 30, 2025.

By Order of the Board
**for NCC Limited**
**A.A.V. RANGA RAJU**
**Managing Director**

Place : Hyderabad
Date : 06.08.2026

# సింగరేణికి 'నైనీ' సిరులు

- ఒడిశా నుంచి తొలి బొగ్గు రైలు రాష్ట్రానికి
- 59 వ్యాగన్లలో 4 వేల టన్నుల బొగ్గు రాక
- తెలంగాణ ఇంధన భద్రతకు భరోసా
- ఫలించిన డిప్యూటీ సీఎం కృషి
- అమెరికా నుంచి సింగరేణి యాజమాన్యం, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన భట్టి

హైదరాబాద్/మంచిర్యాల, ఆగస్టు6 (విజయక్రాంతి): సింగరేణి చరిత్రలో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఏళ్లుగా కాగితాలకే పరిమితమైన ఒడిశాలోని 'నైనీ' బొగ్గు బ్లాక్ ఎట్టకేలకు కార్యరూపం దాల్చింది. ఒడిశాలోని నైనీ గని నుంచి తొలి బొగ్గు రేకు రైలు 1,131 కిలోమీటర్ల ప్రయాణం చేసి గురువారం మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి (ఎస్టీపీపీ) చేరుకుంది. 59 వ్యాగన్లలో నాలుగు వేల టన్నుల నాణ్యమైన జీ–10 గ్రేడ్ బొగ్గు సింగరేణికి చేరుకోవడం రాష్ట్ర ఇంధన రంగానికి కొత్త కళను తీసుకొచ్చింది. ఇతర రాష్ట్రంలోని సింగరేణి నుంచి తెలంగాణకు బొగ్గు సరఫరా కావడం సంస్థ చరిత్రలో ఇదే తొలిసారి కావడంతో ఎస్టీపీపీలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ ఇంధన భద్రతలో ఇది సువర్ణాధ్యాయంగా నిలిచింది. కేంద్ర బొగ్గు శాఖ 2015లో సింగరేణికి నైనీ బొగ్గు బ్లాక్‌ను కేటాయించింది. అయితే తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం నైనీ బ్లాక్‌ను గాలికొదిలేసింది. దీంతో అనుమతులు రాక ప్రాజెక్టు పడకేసింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నైని బొగ్గు గనిపై ప్రత్యేక దృష్టి సారించారు. అనుమతుల సాధనలో ఎన్నో అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అలుపెరగని కృషి చేశారు. స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటనకు వెళ్లారు. 2024 జూలైలో తొలిసారిగా ఒడిశా వెళ్లి అక్కడి ప్రభుత్వంతో, అధికారులతో జరిపిన చర్చలు సత్ఫలితాలనిచ్చాయి. అడ్డంకులన్నీ తొలగిపోవడంతో 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని డిప్యూటీ సీఎం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఆరుగాలం శ్రమ ఫలితంగా, నేడు నైనీ నుంచి తొలి బొగ్గు రేకు తెలంగాణ గడ్డపైకి చేరుకుంది.

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి చేరుకున్న తొలి నైనీ బొగ్గు రైల్వే రేకుకు సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వీ. సూర్యనారాయణ, డైరెక్టర్(ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో ఇటీవల తాడిచెర్ల –2, మణుగూరు డిప్ సైడ్ బ్లాకులు సంస్థకు లభించాయన్నారు. త్వరలో మరికొన్ని గనులను కూడా సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. నైనీ గని సాధనకు కృషి చేసిన తెలంగాణ ప్రభుత్వానికి వారు సంస్థ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

**చారిత్రాత్మక సందర్భం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

నైనీ నుంచి తొలి బొగ్గు రాష్ట్రానికి చేరిన నేపథ్యంలో అమెరికా పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. అక్కడి నుంచి సింగరేణి యాజమాన్యానికి, కార్మికులకు వీడియో ద్వారా అభినందనలు తెలియజేశారు. సింగరేణికి ఇది ఒక చారిత్రాత్మక సందర్భం, రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చడమే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా సింగరేణి బొగ్గును సరఫరా చేస్తుందన్నారు. పెరుగుతున్న రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని పెంచే ప్రక్రియ కొనసాగుతుందని, ఇప్పటికే 'తాడిచర్ల–2' బ్లాక్‌ను పొందామని, ఇటీవల వేలంలో మనుగూరు బ్లాక్‌ను దక్కించుకున్నామని భట్టి వెల్లడించారు. భవిష్యత్తులో మరిన్ని బ్లాకులను సాధించేందుకు సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రాబోయే వందేళ్లలో సింగరేణి కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా, క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ తవ్వకాల్లోకి కూడా అడుగుపెట్టాలని, ప్రపంచంలోనే అత్యుత్తమ మైనింగ్ సంస్థలతో పోటీపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అందుకోసం అత్యాధునిక మైనింగ్ యంత్రాలు ప్రపంచంలో ఎక్కడ అందుబాటులో ఉన్నా, వాటిని తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందులో భాగంగానే క్యాటర్ పిల్లర్ కంపెనీకి చెందిన ఆధునిక మైనింగ్ పరికరాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఒడిశా నుంచి తెలంగాణకు తొలి బొగ్గు రవాణా విజయవంతం కావడంలో సహకరించిన తెలంగాణ ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వం, భారతీయ రైల్వేలు, సంబంధిత అధికారులు, ఉద్యోగులకు సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సింగరేణిలో అత్యాధునిక సాంకేతికత

- బ్లాకుల అభివృద్ధి, గనుల్లో భద్రతే లక్ష్యం
- అమెరికాలో డిప్యూటీ సీఎం భట్టి బృందం పర్యటన
- కేటర్‌పిల్లర్, కొమాట్సు కేంద్రాల సందర్శన

హైదరాబాద్, ఆగస్టు 6 (విజయక్రాంతి): తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, జిమ్కో సీనియర్ అధికారులతో కూడిన ఉన్నతస్థాయి బృందం అమెరికాలో పర్యటిస్తోంది. ఈ పర్యటనలో భాగంగా గురువారం బృందం సభ్యులు టెక్సాస్, అరిజోనా రాష్ట్రాల్లో ఉన్న ప్రఖ్యాత మైనింగ్ యంత్రాల తయారీ కేంద్రాలను సందర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సింగరేణికి తీసుకురావడం, తద్వారా గనుల్లో భద్రతను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఈ పర్యటనకు శ్రీకారం చుట్టాయి. ముందుగా అరిజోనా రాష్ట్రం టక్సన్‌లోని కేటర్‌పిల్లర్ డెమానిస్ట్రేషన్ అండ్ లెర్నింగ్ సెంటర్‌ను డిప్యూటీ సీఎం బృందం సందర్శించింది. అక్కడ స్వయంచాలిత (అటానమస్), రిమోట్ కంట్రోల్ ద్వారా పనిచేసే భారీ మైనింగ్ యంత్రాల పనితీరును ప్రత్యక్షంగా వీక్షించింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాల విడిభాగాలు, ఆపరేటర్ల శిక్షణా విధానాలు, ప్రమాద నివారణ భద్రతా వ్యవస్థల పనితీరుపై చర్చించారు. అనంతరం డల్లాస్ లాంగ్‌వ్యూలో 'కొమాట్సు మైనింగ్ కార్పొరేషన్'ను సందర్శించారు. అక్కడి పనివిధానాన్ని పరిశీలించి ప్రతినిధులతో చర్చలు జరిపారు. సాంకేతిక బదిలీ ఒప్పందాల ద్వారా భవిష్యత్తులో తెలంగాణలోనే సర్వీస్ యూనిట్లు ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ఇటీవల సింగరేణి సంస్థ రెండు భారీ బొగ్గు బ్లాకులను దక్కించుకున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్, క్యాటర్‌పిల్లర్ ఇండియా ప్రతినిధి ఆర్‌కె మిశ్రా, డెన్నిస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రెడిట్ సీఎంకు.. వేటు అధికారిపైనా!

- ఎఫ్ఐఆర్‌ల ఘనత తనదేనంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారం
- కేసు నమోదు చేసిన అధికారిపైనే చర్యలు
- రేవంత్ వైఖరి దొంగే దొంగ అని అరిచినట్లుంది
- అధికారులను శిక్షించడమే ప్రభుత్వ విధానమా?
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 6 (విజయక్రాంతి) : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఖరి దొంగే దొంగ అని అరిచినట్లుగా ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. మెటా ఇండియా హెడ్ అరుణ్ శ్రీనివాతో పాటు పలువురు సోషల్ మీడియా అకౌంట్ నిర్వాహకులపై హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడంలో తన ప్రభుత్వానిదే ఘనత అన్నట్లుగా చెప్పుకోవడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని బహిర్గతం చేస్తోందని గురువారం ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని లక్ష్యంగా చేసుకుని మార్ఫింగ్ చేసిన, అసభ్యకరమైన, అభ్యంతరకరమైన సోషల్ మీడియా పోస్టులపై తెలంగాణ బీజేపీ కార్యకర్తలు అధికారికంగా ఫిర్యాదులు చేయడంతో ఈ కేసులు నమోదయ్యాయన్నారు. ఆ ఫిర్యాదుల ఆధారంగా హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), సమాచార సాంకేతిక చట్టం (ఆర్‌టీఐ)లోని సంబంధిత నిబంధనల కింద రెండు కేసులను నమోదు చేశారని రాంచందర్‌రావు తెలిపారు. బీజేపీ కార్యకర్తల ఫిర్యాదుతో పోలీసులు తమ చట్టబద్ధమైన విధి నిర్వహణలో భాగంగా చేపట్టిన చర్యలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆ ఘనతను ఆపాదించుకునే నైతిక హక్కు ఏమాత్రం లేదన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు సీఎం రేవంత్‌రెడ్డి తన ఘనతే అని చెప్పుకుంటే కేసులునమోదు చేసిన మరుసటి రోజే హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబును బాధ్యతల నుంచి ఎందుకు తప్పించారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ల నమోదును సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించి సమర్థిస్తే .. ఆ కేసుల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారిని వెంటనే ఎందుకు తొలగించారు ? ఆ పోలీసు అధికారినే శిక్షించడాన్ని ఎలా సమర్థించుకుంటారు? అని ప్రశ్నించారు. అధికారులను ఇష్టానుసారంగా బాధ్యతల నుంచి తొలగించడం, తరచూ బదిలీలు చేయడం, తెలంగాణ పరిపాలనా వ్యవస్థ స్వతంత్రతను, అధికారుల మనోధైర్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. ఘనతను మాత్రం తమ ఖాతాలో వేసుకోవడం.. విధులు నిర్వహించిన అధికారులను శిక్షించడమే ప్రభుత్వ విధానమా? అని ఆయన నిలదీశారు.

# రైస్ మిల్లులపై విజిలెన్స్ దాడులు

- పరారీలో కరీంనగర్ మిల్లర్లు
- పలువురిపై కేసులు నమోదు

కరీంనగర్, ఆగస్టు 6 (విజయక్రాంతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ ధాన్యం సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) పక్కదారి పట్టడంపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో కోట్ల విలువైన ధాన్యం నిల్వలు తక్కువగా ఉన్నట్లు గుర్తించి సంబంధిత మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారు. దాడులకు భయపడి జగిత్యాలకు చెందిన బీజేపీ నాయకుడు, సుల్తానాబాద్‌కు చెందిన మిల్లు యజమాని పరారయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని జమ్మికుంట, హుజురాబాద్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ తదితర ప్రాంతాల్లోని పలు రైస్‌మిల్లుల్లో నిర్వహించిన సోదాల్లో వేలాది మెట్రిక్ టన్నుల ధాన్యం మాయమైనట్లు వెల్లడైంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు రూ.800 కోట్ల వరకు విలువైన సీఎంఆర్ బియ్యం బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని పక్కదారి పట్టించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నిబంధనలు పాటించని, ప్రభుత్వ ధాన్యాన్ని స్వాహా చేసిన రైస్ మిల్లుల యజమానులపై బీఎన్ఎస్, నిత్యావసర చట్టాల కింద కేసులతో దర్యాప్తు ముమ్మరం చేశారు.

**కుటుంబ సభ్యుల పై కేసు నమోదు**

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కొండ లక్ష్మణ్‌తోపాటు అతని కుటుంబ సభ్యులకు రైస్ మిల్లులు ఉన్నాయి. సీఎంఆర్ ద్వారా సేకరించిన ధాన్యానికి తగిన బియ్యాన్ని లెవీ చెల్లించలేదు. జగిత్యాల సమీపంలోని తక్కల్లపల్లిలోని శ్రీ అభయాంజనేయ సాయి, లక్ష్మీ బాలాజీ, లక్ష్మీ గణపతి ఇండస్ట్రీస్ల ద్వారా 34,386.785 మెట్రిక్ టన్నుల బియ్యం ఎఫ్ సి ఐ కి అప్పగించాల్సి ఉంది. రూ. 87.89 కోట్ల విలువైన రైస్ ప్రభుత్వానికి అప్పగించ లేదని సివిల్ సప్లై అధికారులు లెక్క తేల్చారు. దీంతో కొండ లక్ష్మణ్, అతని భార్య, జగిత్యాల మునిసిపల్ కౌన్సిలర్ కొండ అరుణ (బీజేపీ), అతని సంతానం కొండ ప్రణిత్, కొండ ఉపేందర్ లపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.

బండారి మారుతిపై రెండు కేసులు అయ్యాయి. సుల్తానాబాద్‌లో 30 కోట్లు, కరీంనగర్‌లో 130కోట్ల విలువచేసే బియ్యం ఎఫ్‌సీఐకి అప్పగించకపోవడంతో కేసు నమోదు చేశారు. పెద్దపల్లి జిల్లాలో రైస్ మిల్లుల నుంచి గురువారం వరకు రూ.297 కోట్ల బకాయిలు ఉన్నాయని పెద్దపల్లి డీఎం శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

# రూ.500 కోట్ల ధాన్యం స్కాం!

- రాష్ట్ర ఖజానాకు భారీగా నష్టం
- అక్రమాలపై సమగ్ర విచారణ చేయండి
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు లేఖ




హైదరాబాద్, ఆగస్టు 6 (విజయక్రాంతి) : 'రూ.500 కోట్ల విలువైన దాదాపు 90 వేల టన్నుల ధాన్యం అక్రమ మళ్లింపు వ్యవహారంపై వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం లెక్కలు తేల్చేందుకు సమగ్ర, పారదర్శక విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. కస్టమ్ మిల్లింగ్ కోసం మిల్లులకు అప్పగించిన వేల టన్నుల ధాన్యం కనిపించకపోవడం, ప్రభుత్వం చేరాల్సిన బియ్యంగా తిరిగి రాకపోవడంతో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని లేఖలో పేర్కొన్నారు. 2023 నుంచి మిల్లర్లకు సరఫరా చేసిన ధాన్యం, ప్రభుత్వానికి అందిన బియ్యం పరిమాణం మధ్య వ్యత్యాసం పెరుగుతుందని, ఈ పరిణామాలు రైతులు, ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీస్తున్నాయన్నారు. ధాన్యం కొనుగోలు వ్యవస్థ రైతుల జీవనోపాధికి కీలకమైనదని, ధాన్యం మళ్లింపు లేదా దుర్వినియోగం వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం కలగడమే కాకుండా రైతుల్లో ప్రభుత్వంపై విశ్వాసం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే జరుపుతున్న దర్యాప్తును కూడా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఈ అక్రమ దందాలో ఎవరి ప్రమేయం ఉన్నా, వారి హోదా, రాజకీయాలతో సంబంధం లేకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు అలాగే ధాన్యం కొనుగోలు, రవాణా, నిల్వ, కస్టమ్ మిల్లింగ్ ప్రక్రియల్లో పటిష్టమైన పర్యవేక్షణ, జవాబుదారీతనాన్ని పెంచే విధంగా వ్యవస్థాగత సంస్కరణలు చేపట్టాలని సూచించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, ప్రభుత్వ నిధులను కాపాడేందుకు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యమిచ్చి అవసరమైన చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు.



# మానవత్వాన్ని చాటిన జగ్గారెడ్డి

- అర్ధరాత్రి పసికందు ప్రాణం కాపాడిన నేత
- కారులో ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయాలని ఆదేశం

సంగారెడ్డి, ఆగస్టు 6 (విజయక్రాంతి): అర్ధరాత్రి వేళ ఓ పసికందుకు సకాలంలో చికిత్స అందేలా చేసి, ఆపదలో తానున్నాన్న పేరును మరోమారు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సార్థకం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. అర్ధరాత్రి వేళ ఓ చంటిబిడ్డను ఎత్తుకొని సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం ఓ మహిళ వచ్చింది. ఎటువెళ్లాలో తెలియక చంటిబిడ్డను ఎత్తుకొని గేటువద్ద ఉన్న మహిళల వార్డులో దీనంగా నిలబడింది. ఇంతలో దేవుడు పిలిచినట్లు జగ్గారెడ్డి అర్ధరాత్రి సమయంలో తనిఖీలకు వచ్చారు. ఇంతలో మహిళ పరిస్థితిని గమనించారు. ఏమైందని ఆరాతీశారు. ఆమె తన పరిస్థితిని వివరించింది. వెంటనే స్పందించిన జగ్గారెడ్డి తన కారులో మహిళల వార్డు నుంచి ఎంసీహెచ్ వరకు తల్లిబిడ్డలను తీసుకువెళ్లి, రెండో అంతస్తులోని పిల్లల వార్డులో చేర్పించి, వైద్యులకు చికిత్సలు చేయాలని ఆదేశాలిచ్చారు. వెంటనే వైద్యులు చికిత్సలు మొదలు పెట్టారు.అనంతరం డ్రైవర్ అయిన మహిళ భర్తతో జగ్గారెడ్డి ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఆసుపత్రికి రావాలని సూచించారు. దీంతో జగ్గారెడ్డిలోని మానవత్వాన్ని పలువురు కొనియాడారు.



బెంగళూరులో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, బీసీ సంఘాల నేతలు

# నేడే జాతీయ ఓబీసీ మహాసభ

- బెంగళూరులో ఏర్పాట్లు పూర్తి
- హాజరుకానున్న కర్ణాటక సీఎం డీకే, కేంద్ర మంత్రులు, 29 రాష్ట్రాల బీసీ ప్రతినిధులు: జాజుల శ్రీనివాస్‌గౌడ్ వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 6 (విజయక్రాంతి): కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు దేశవ్యాప్తంగా బీసీలను ఏకం చేయడానికి శుక్రవారం బెంగళూరులో నిర్వహించే జాతీయ ఓబీసీ మహాసభకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేసినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఏపీ అధ్యక్షుడు కేసిన శంకర్‌రావు, రాష్ట్రీయ ఓబీసీ మహాసంగ్ మహారాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ పవన్‌రాజ్‌తైవాడే తెలిపారు. బెంగళూరులోని సిటీ యూనివర్సిటీలో ఉన్న డాక్టర్ మన్మోహన్‌సింగ్ జ్ఞానజ్యోతి ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు జాతీయ మహాసభలు ప్రారంభమవుతాయని తెలిపారు. కర్ణాటక సీఎం డీకే శివకుమార్, కేపీసీసీ అధ్యక్షుడు హరిప్రసాద్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల మంత్రులు, ఎంపీలు, ఓబీసీనేతలు పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

# కస్టడీలో ఉదయ్ కృష్ణారెడ్డి

- అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో విచారణ
- డిజిటల్ ఆధారాల సేకరణపై పోలీసుల దృష్టి



రంగారెడ్డి, ఆగస్టు 6 (విజయక్రాంతి): సహచర మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లి కోర్టు రెండు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించిన నేపథ్యంలో గురువారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో విచారించారు. డీసీపీ లావణ్య పర్యవేక్షణలో ఉమెన్ సేఫ్టీవింగ్ అధికారులు విచారణను ప్రతిష్టాత్మకంగా, అత్యంత గోప్యంగా నిర్వహిస్తున్నారు. ఉదయ్‌కృష్ణారెడ్డి మొబైల్‌ఫోన్, ల్యాప్టాప్ తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను స్వాధీనం చేసుకుని, చాట్స్, కాల్ డేటా ఆధారాలను సేకరిస్తున్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT MEDCHAL**
**O.S. No. 61 of 2025**

BETWEEN:
Sri Gunti Kumar & Another ... Plaintiffs
AND
Sri Gunti Sathaiah & Others ... Defendants

**NOTICE**

Defendant No. 3
Sri Gunti Veresam,S/o. G. Sathaiah,Aged about 60 years,Occupation: Agriculture,R/o. H. No. 1-57, Konaipally Village,Nuthankal Post, Medchal Mandal & District, Telangana.

The above-named Plaintiffs have filed a suit for partition, separate possession, and declaration that the registered documents are null and void against the Defendants, seeking To Pass a decree and judgment Thereby allotting a share in the Suit Schedule Property A to E.in which The Hon'ble Court has directed that notice be serve the notice on Defendant No. 3 for the purpose of your appearance.

Please take notice that the above suit stands posted to 24-08-2026 for your appearance. Thus You are required to appear before the above said Hon'ble Court either in person/s or through an advocate/s on 24-08-2026 at 10:30 A.M., failing which the matter will be decided ex parte.

(BY ORDER OF THE COURT)
**Sd/- G. SHIVA KRISHNA,**
Advocate
Office: Flat No. 208, House No. 10-2-287/1/A, Vijaya Towers, A-Block, Shanthi Nagar, Near Masab Tank Police Station, Hyderabad – 500028. Ph: 8886666909. Counsel for Plaintiffs

**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S No. 2134 OF 2026**

Between:
Easther Rani & Jasicca ...Plaintiffs
AND
1.The Mandal Revenue officer, (Thasildar of Kairthabad Mandal, Hyderabad, T.S
2. All Concerned ...Defendants No. 1 & 2

**NOTICE**

To
ALL CONCERNED

Take notice that the plaintiff herein file the above suit in O.S No. 2134 of 2026 on the file of the above said court for declaration to declare the plaintiffs Easther Rani and her daughter Jasicca as his legal heirs of the deceased namely P. Mallikarjun who died on 25-11-2014 at H.No. 6-1-487/40/2, Mahabarath Nagar, Kairthabad, Hyderabad and the above said suit is posted to 24-08-2026 for publication of notice.

Therefore, anybody has got any objection or claim of any nature they may appear before the above said court on 24-08-2026 at 10:30AM to file the objections if any either by personal of through advocate duly instructed. Failing which the matter will be heard in your absence.

'By order of the court"
Sd/- **T.V.R MURTHY, M.VENKATESH**
Advocates
18-1-101/3/88, Uppuguda, Hyderabad. **Cell No. 8179690462**
Counsel for Plaintiffs

**PUBLIC NOTICE**

It is hereby informed to the general public that my clients (1) SMT. GANLA PUSHPA RANI, W/o. Ganla Nagaraju, R/o. H.No. 3-13-137/4/2, Baba Nagar Colony, Mallapur, Nacharam, Uppal Mandal, Medchal-Malkajgiri District; and (2) SMT. RAMAVATHI RUDRARAJU, W/o. Rudraraju Narasimha Krishna Srinivasa Raju, aged about 54 years, Occ: Housewife, R/o. H.No. 15-15-30/B, Prasanti Nilayam, Sudarshan Nagar, Lingampalli, Serilingampally, Rangareddy District; have jointly entered into an Agreement of Sale to purchase agricultural land admeasuring Ac.0-05 guntas in Survey No.4/2 and Ac.0-15 guntas in Survey No.5/2 (totally admeasuring Ac.0-20 guntas), situated at Chamapur Village, erstwhile Athmakur Mandal, Nalgonda District and presently Motakonduru Mandal, Yadadri Bhuvanagiri District, Telangana; with Sri Padam Ram Prasad, W/o. Padam Laxmi Narsaiah who had earlier purchased the same from Sri Ranuva Venkateshwar Rao, S/o. Papa Rao vide Sale Deed dated 29-09-2016 registered as Doct.No. 4458/2016 at the Office of Sub-Registrar, Mothkur.

As such any person/s having any right, claim, interest or demand over the above said property may intimate the same with all relevant documents, if any, to the undersigned within seven days from the date of publication of this notice, failing which my client shall proceed further with registration of sale deed in their favour and no claims shall be entertained later.

**SD/- SRIDHAR KARANAM,** Advocate
#202, 1st Floor, Ashray Apartments,
H.No.1-4-60/F2, Vasant Vihar Colony,
Street No.8, Habsiguda, Hyderabad-07.
Cell: 9246571195

**PUBLIC NOTICE**

It is hereby informed to the general public that my clients (1) SMT. GANLA PUSHPA RANI, W/o. Ganla Nagaraju, R/o. H.No. 3-13-137/4/2, Baba Nagar Colony, Mallapur, Nacharam, Uppal Mandal, Medchal-Malkajgiri District; and (2) SMT. RAMAVATHI RUDRARAJU, W/o. Rudraraju Narasimha Krishna Srinivasa Raju, aged about 54 years, Occ: Housewife, R/o. H.No. 15-15-30/B, Prasanti Nilayam, Sudarshan Nagar, Lingampalli, Serilingampally, Rangareddy District; have jointly entered into an Agreement of Sale to purchase agricultural land admeasuring Ac.0-09 guntas in Survey No.3, Ac.0-16 guntas in Survey No.4, Ac.0-26 guntas in Survey No.5, Ac.0-20 guntas in Survey No.6, Ac.1-09 guntas in Survey No.13 (totally admeasuring Ac.3-00 guntas), situated at Chamapur Village, erstwhile Athmakur Mandal, Nalgonda District and presently Motakonduru Mandal, Yadadri Bhuvanagiri District, Telangana; with Smt. Bandi Upendra, W/o. Narsimaha who had earlier purchased the same from Sri Ranuva Venkateshwar Rao, S/o. Papa Rao vide Sale Deed dated 29-09-2016 registered as Doct.No. 4459/2016 at the Office of Sub-Registrar, Mothkur.

As such any person/s having any right, claim, interest or demand over the above said property may intimate the same with all relevant documents, if any, to the undersigned within seven days from the date of publication of this notice, failing which my client shall proceed further with registration of sale deed in their favour and no claims shall be entertained later.

**SD/- SRIDHAR KARANAM,** Advocate
#202, 1st Floor, Ashray Apartments,
H.No.1-4-60/F2, Vasant Vihar Colony,
Street No.8, Habsiguda, Hyderabad-07.
Cell: 9246571195

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్–I, హైదరాబాద్**
**(3వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, ఆబిడ్స్, హైదరాబాద్–500001)**
**OA No. 404 of 2026**

పంజాబ్ నేషనల్ బ్యాంక్, శాఖ కార్యాలయం: సూర్యాపేట్ ...అప్లికెంట్
వర్సెస్
దుగ్యాల పాపారావు మరియు 27 ఇతరులు ...ప్రతివాదులు

పత్రికా ప్రచురణ విధానం ద్వారా సమన్లు

దిగువ వారికి,

1. **శ్రీ ఎరుగు అంజయ్య, తండ్రి సాయేలు,** వయస్సు సుమారు 41 సంవత్సరాలు, వృత్తి: ఇతరములు, నివాసము: 4–69, యర్రపహాడ్, యర్రపహాడ్, నూతన్‌కల్, సూర్యాపేట, తెలంగాణ–508221.
2. **శ్రీ తందారి పాపయ్య, తండ్రి బుచ్చయ్య,** వయస్సు సుమారు 43 సంవత్సరాలు, వృత్తి: రైతు, నివాసము: 4–19/1, రెడ్డిగూడెం, రెడ్డిగూడెం, మద్దిరాల, సూర్యాపేట, తెలంగాణ–508280
3. **శ్రీ తునికి భద్రయ్య, తండ్రి నర్సయ్య,** వయస్సు సుమారు 39 సంవత్సరాలు, వృత్తి: రైతు, నివాసము: 1, రెడ్డిగూడెం, రెడ్డిగూడ, మద్దిరాల,సూర్యాపేట, తెలంగాణ–508222.
4. **శ్రీమతి మోతినేని కవిత, భర్త దోడ వీరేష్,** వయస్సు 30 సంవత్సరాలు, నివాసము: ఇంటి నెం. 1–33, జలాల్‌పురం, సూర్యాపేట్–508223.
5. **శ్రీ బార్పటి చిరంజీవి, తండ్రి బార్పటి వెంకటయ్య,** వయస్సు 35 సంవత్సరాలు, నివాసము: ప్లాట్ నం. 47, సుందరయ్య నగర్, సూర్యాపేట్–508213.
6. **శ్రీ మేనేని రోహిత్ తండ్రి లక్ష్మారావు,** వయస్సు 30 సంవత్సరాలు, నివాసము: ఇంటి నం. 1–39, తూర్పు బజార్, తుంగతుర్తి–508280.
7. **శ్రీ కాసం ఆనంద్, తండ్రి భిక్షం,** వయస్సు 46 సంవత్సరాలు, నివాసము: ఇంటి నం. 1–6–141/5/6/1, విద్యానగర్ కాలనీ, రామ్మూర్తి హాస్పిటల్ దగ్గర , సూర్యాపేట్–508213.
8. **శ్రీమతి గుండ ఝాన్సీలక్ష్మి, భర్త బ్రహ్మయ్య,** వయస్సు 69 సంవత్సరాలు, నివాసము: ఇంటి నం. 12–52/బి, ఆఫీసర్స్ కాలనీ, నకిరేకల్–508211.
9. **వల్లాద్రి పుల్లారెడ్డి @ పుల్లయ్య, తండ్రి బుచ్చిరెడ్డి,** వయస్సు 75 సంవత్సరాలు, ముకుందాపురం, నూతన్‌కల్ మండలం, సూర్యాపేట్–508221.

**పై OA No. 404 ఆఫ్ 2026లో రూ. 21,29,898.11 (ఇరవై ఒక్క లక్షల ఇరవై తొమ్మిది వేల ఎనిమిది వందల తొంబై ఎనిమిది రూపాయల పదకొండు పైసలు మాత్రమే)** లను రాబట్టుకొనుటకు DRT–1, హైదరాబాద్ సమక్షంలో అప్లికెంట్ బ్యాంక్ ద్వారా ఫైల్ చేయబడినది. గౌరవనీయ ట్రిబ్యునల్ పత్రికా ప్రచురణ విధానం ద్వారా ప్రతివాదులకు సమన్లు జారీ చేసింది మరియు విషయం 07–09–2026కు పోస్ట్ చేయబడింది.

చట్టంలోని సెక్షన్ 19లోని సబ్ సెక్షన్ (4)కు అనుగుణంగా ప్రతివాదులైన మిమ్మల్ని దిగువ విధంగా ఆదేశించడం జరిగినది.

(i) కోరబడిన రిలీఫ్ ఎందుకు మంజూరు చేయబడలేదో మీకు సమన్లు పంపిణీ చేసిన 30 రోజుల్లోగా కారణం తెలియజేయగలరు;

(ii) ఒరిజినల్ దరఖాస్తు యొక్క సీరియల్ నం.3A క్రింద దరఖాస్తుదారుని ద్వారా నిర్దిష్టపరిచిన ఆస్తులు మరియు అస్సెట్స్ కాకుండా ఇతర అస్సెట్ల వివరాలు తెలియజేయగలరు;

(iii) ఆస్తుల అటాచ్‌మెంట్ కొరకు విచారణ పెండింగ్‌లో ఉన్న మరియు దరఖాస్తు పరిష్కారం కొరకు ఒరిజినల్ దరఖాస్తు యొక్క సీరియల్ నం. 3A క్రింద వెల్లడించిన సెక్యూర్డ్ అస్సెట్స్ లేదా సదరు ఇతర అస్సెట్లను విక్రయించుటకు లేదా వాటితో లావాదేవీలు నిర్వహించుటనుండి మీరు నిరోధించబడినారు;

(iv) ట్రిబ్యునల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఒరిజినల్ దరఖాస్తు యొక్క సీరియల్ నం.3A క్రింద నిర్దిష్టపరిచిన లేదా ప్రకటించబడిన ఆస్తులు మరియు / లేదా ఇతర అస్సెట్స్‌పై కల్పించబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్‌పై ఏవేని అస్సెట్లకు సంబంధించి తన వ్యాపారానికి సంబంధించిన సాధారణ పద్ధతి మినహాయించి విక్రయంద్వారాగానీ, లీజు ద్వారాగానీ లేదా ఇతర విధంగాగానీ సదరు అస్సెట్లను మీరు బదిలీ చేయరాదు;

(v) వ్యాపారానికి సంబంధించిన సాధారణ పద్ధతిలో సెక్యూర్డ్ అస్సెట్స్ మరియు ఆస్తుల యొక్క అమ్మకంద్వారా రాబట్టుకున్న సేల్ ప్రొసీడ్స్ కొరకు ఖాతాకు మీరు జవాబుదారి అవుతారు మరియు సదరు అస్సెట్స్‌పై సెక్యూరిటీ ఇంటరెస్ట్ నిలువరించు బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలతో నిర్వహించబడు ఖాతా నందు సదరు సేల్ ప్రొసీడ్స్‌ను మీరు జమ చేయాలి.

కోరబడిన పరిహారాలు ఎందుకు మంజూరు చేయబడలేదో తెలుసుకొనుటకు స్వయంగా లేదా తగువిధంగా అధికారమివ్వబడిన అడ్వకేట్ ద్వారా డెట్స్ రికవరీ ట్రిబ్యునల్–1, హైదరాబాద్, 3వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, ఆబిడ్స్, హైదరాబాద్ వద్ద 07–09–2026న ఉ. 10.30 గంటలకు మీరు కారణం తెలియజేయవలసి ఉన్నది.

అప్లికేషన్ విఫలమైన సందర్భంలో మీ పరోక్షంలో విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

**04 ఆగస్టు, 2026న ఈ ట్రిబ్యునల్ యొక్క సీలు వేసి స్వయంగా ఇవ్వబడినది.**

//ట్రిబ్యునల్ ఉత్తర్వు మేరకు//
సం/–(రిజిస్ట్రార్)
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్–1, హైదరాబాద్

# NCC లిమిటెడ్

CIN: L72200TG1990PLC011146
రిజిస్టర్డ్ ఆఫీస్: NCC హౌజ్, మాదాపూర్, హైదరాబాద్ –500081
Tel: 040-23268888, Fax: 040-23125555, E-mail: ncc.ho@ncctld.in

NCC
www.ncclimited.com

**త్రైమాసికం ముగింపు 30 జూన్ 2026 కొరకు**
**అన్‌ఆడిటెడ్ స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ ఫలితాల సారాంశం**

(రూ. కోట్లలో)

| క్ర. సం. | వివరాలు | స్టాండలోన్ | | | కన్సాలిడేటెడ్ | | |
|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసికం ముగింపు | | సంవత్సరం ముగింపు | త్రైమాసికం ముగింపు | | సంవత్సరం ముగింపు |
| | | 30.06.2026 | 30.06.2025 | 31.03.2026 | 30.06.2026 | 30.06.2025 | 31.03.2026 |
| | | అడిట్ చేయని | అడిట్ చేయని | అడిట్ చేసిన | అడిట్ చేయని | అడిట్ చేయని | అడిట్ చేసిన |
| 1 | మొత్తం ఆదాయం | 4,952.45 | 4,429.76 | 17,669.28 | 5,842.48 | 5,207.93 | 20,944.40 |
| 2 | సదరు కాలానికి నికర లాభం (పన్నుకు ముందు, ఎక్సెప్షనల్ మరియు/లేదా ఎక్స్‌ట్రార్డినరీ ఐటమ్స్) | 253.51 | 240.69 | 780.32 | 308.44 | 266.40 | 977.07 |
| 3 | పన్నుకు ముందు కాలానికి నికర లాభం (ఎక్సెప్షనల్ మరియు / లేదా ఎక్స్‌ట్రార్డినరీ ఐటమ్స్ తర్వాత), అసోసియేట్స్ లాభాలు / (నష్టాలు) వాటా తర్వాత | 253.51 | 240.69 | 725.67 | 311.64 | 268.36 | 952.16 |
| 4 | పన్నుకు తరువాత కాలానికి నికర లాభం (ఎక్సెప్షనల్ మరియు/లేదా ఎక్స్‌ట్రార్డినరీ ఐటమ్స్ తర్వాత), అసోసియేట్స్ లాభాలు/ (నష్టాలు) వాటా తర్వాత | 187.31 | 189.99 | 576.76 | 228.90 | 204.64 | 723.96 |
| 5 | **ఆరోపితమునకు:** | | | | | | |
| | కంపెనీ షేర్‌హోల్డర్లు | | | | 216.40 | 192.14 | 675.32 |
| | నాన్–కంట్రోలింగ్ ఇంటరెస్ట్స్ | | | | 12.50 | 12.50 | 48.64 |
| 6 | సదరు కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (సదరు కాలం కొరకు కలిగి ఉన్న లాభం (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)) | 186.15 | 189.44 | 582.42 | 228.99 | 204.33 | 728.38 |
| 7 | చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ రూ. 2/- ఒక షేర్‌కు) | 125.57 | 125.57 | 125.57 | 125.57 | 125.57 | 125.57 |
| 8 | ఇతర ఈక్విటీ (రివల్యూషన్ రిజర్వులు మినహా) | | | 7,448.85 | | | 7,743.38 |
| 9 | ఒక షేరు కొరకు ఆర్జనలు (ఒక్కోదానికి రూ. 2/-) | | | | | | |
| | – బేసిక్ | 2.98 | 3.03 | 9.19 | 3.45 | 3.06 | 10.76 |
| | – డైల్యూటెడ్ | 2.98 | 3.03 | 9.19 | 3.45 | 3.06 | 10.76 |

**గమనికలు:**

1. SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజ్‌తో ఫైల్ చేయబడిన త్రైమాసిక / సంవత్సర ముగింపు స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ ఫలితాల సవివరమైన నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. త్రైమాసిక / సంవత్సర ముగింపు స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ ఫలితాల పూర్తి నమూనా కంపెనీ వెబ్‌సైట్ (www.ncclimited.com) మరియు BSE (www.bseindia.com) మరియు NSE (www.nseindia.com) వెబ్‌సైట్స్‌లో లభిస్తాయి.
2. NCC లిమిటెడ్ (కంపెనీ) యొక్క అన్‌ఆడిటెడ్ ఫైనాన్షియల్ ఫలితాల యొక్క పై స్టేట్‌మెంట్ దిగువ దాని క్రింద జారీ చేయబడిన సంబంధిత రూల్స్‌తో చదువబడే కంపెనీస్ యాక్ట్, 2013 (''యాక్ట్'')లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ ('Ind AS')కు అనుగుణంగా రూపొందించబడింది, సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) ద్వారా జారీచేయబడిన మార్గదర్శకాలు మరియు భారత దేశంలో సాధారణంగా అంగీకరించే ఇతర సూత్రాలు అడిట్ కమిటి ద్వారా పునఃసమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు ఆగస్టు 06, 2026న నిర్వహించిన వాటి సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ద్వారా ఆమోదించబడినవి. చట్టబద్ధమైన అడిటర్లు అన్‌ఆడిటెడ్ ఫైనాన్షియల్ ఫలితాల పరిమిత సమీక్ష నిర్వహించారు మరియు దానిపై మార్పులేని నివేదిక జారీచేశారు.
3. గత కాలవ్యవధికి సంబంధించిన అసాధరణ అంశాలు వరుసగా స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్స్‌లో నవంబర్ 21,2025 నుండి అమలులోకి వచ్చిన కొత్త కార్మిక చట్టాల అమలు కారణంగా మార్చి 31, 2026తో ముగిసిన సంవత్సరానికి ఉద్యోగుల ప్రయోజనాల ఖర్చుల క్రింద చేసిన 33.15 కోట్ల రూపాయల కేటాయింపు మరియు 33.67 కోట్ల రూపాయల కేటాయింపునకు మరియు స్టాండలోన్ ఫైనాన్షియల్స్‌లో మార్చి 31, 2026తో ముగిసిన సంవత్సరానికి అనుబంధ సంస్థలలో ఒక దాని నుండి స్వీకరించవలసిన రుణం యొక్క 21.50 కోట్ల రూపాయల విలువ తగ్గింపునకు సంబంధించినవి.
4. గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT), హైదరాబాద్ వారి జనవరి 30, 2026 నాటి ఉత్తర్వు ద్వారా ఆమోదించబడిన విలీన పథకం ప్రకారం, వ్యాపార సమ్మేళనాలపై Ind AS 103కు అనుబంధం C ప్రకారం అవసరమైన విధంగా, NCC ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హోల్డింగ్స్ లిమిటెడ్ (పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థ) ఏప్రిల్ 1, 2024 నుండి వర్తింపుతో కంపెనీలో విలీనం చేయబడింది. తదనుగుణంగా, పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థ యొక్క ఆర్థిక సమాచారం కంపెనీ యొక్క స్టాండలోన్ ఆర్థిక ఫలితాలలో చేర్చబడింది మరియు జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసికానికి గాను పునరుద్ధరించబడినది.

బోర్డు ఉత్తర్వు మేరకు,
**NCC లిమిటెడ్ తరపున**
**A.A.V. రంగరాజు**
**మేనేజింగ్ డైరెక్టర్**

**ప్రదేశం: హైదరాబాద్**
**తేది: 06–08–2026**